మీ సమస్యలకు... ప్రశ్నలకు

# యేసే జవాబు

## విషయ సూచిక


ఎడిటర్ కలం నుండి ........ 2

క్రిస్మస్ ........ 3

విశ్వాస జీవితం ........ 5

జయ జీవితం ........ 7

అద్భుతాలు ........ 10

100 Marks ........ 12

యేసుక్రీస్తు జన్మదినం ........ 13

ఇశ్రాయేలు దేశపు చిన్నది ........ 15

**WONDERFUL Christmas Message** ........ 17

సాక్ష్యములు ........ 18

క్రిస్మస్ సెలబ్రేషన్స్ ........ 19

ప్రార్థించండి ........ 20

# ఎడిటర్ కలం నుండి...





ప్రభువు నందు ప్రియులైన "యేసే జవాబు" పాఠకులకు, శ్రేయోభిలాషులకు క్రీస్తు నామమున శుభమని చెప్పి వ్రాయునది

దేవుని మహా కృప వలన, ఆయన ఇచ్చిన వాగ్ధానమును బట్టి సంఘ పరిచర్య, "తొలకరి వాన" T.V. పరిచర్య, పత్రిక పరిచర్యలను అనాథ పిల్లల పరిచర్యలను ఎంతో ఆశీర్వాదకరంగా మీ అందరి ప్రార్థనల ద్వారా మరియు సహకారంతో ముందుకు కొనసాగింపచేయుచున్నాము.

అనేక విధములుగా దేవుడు సహాయం చేసినందుకు నిండు వందనములు తెలియజేయు చున్నాను. సువార్తను ప్రకటించుటయే ధ్యేయంగా పెట్టుకొని, ఈ పరిచర్యలో ముందుకు సాగుతుండగా ప్రభువు అనేక మార్గాలను తెరచుచున్నాడు. ప్రపంచపు నలుమూలలకు సువార్తను తీసుకువెళ్ళాలనే భారంతో ప్రార్థిస్తున్నాము. "తొలకరి వాన" అనే T.V. కార్యక్రమాల కొరకు పత్రిక పరిచర్య కొరకు ప్రార్థించండి. ప్రభువు మిమ్మును ప్రేరేపిస్తే మీ కానుకలను పంపుట ద్వారా ఈ పరిచర్యలో పాలిభాగస్థులుకండి.

**పత్రిక పాఠకులకు, శ్రేయోభిలాషులకు మమ్ములను ప్రోత్సహిస్తున్న వారందరికి క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు...**

**- ఎడిటర్ రెవ. జేసుదాస్**

అంకిరెడ్డిపాలెం.

నా ఆత్మను యెహోవా సన్నిధిని కుమ్మరించుచున్నాను -1 సమూ 1:9-19



# Christmas Evans
# క్రిస్మస్



1766 సంవత్సరం క్రిస్మస్ దినమందే జన్మించిన ఇవాన్స్ గారు “జాన్ బన్యన్ ఆఫ్ వేల్స్” పిలవబడుచుండెడివాడు. ప్రాముఖ్యముగా ఆయన గొప్ప ప్రార్థనాపరుడు. ప్రార్థనయే ఆయనకు అనుదిన ఆహారముగా మరియు పరిశుద్ధాత్మయే తన ఊపిరిగా ఉండెను. సువార్త యొక్క ప్రతి ఆశీర్వాదమునకు వారసుడిగా తనను తాను పిలుచుకొని వచ్చెడివారు. తన పరిచర్య దినములన్నిటిలో ఎక్కువ సమయం ఏకాంతముగా గడిపెడివాడు. అతడు తన పరిచర్యా కాలములో చాలా సంవత్సరములు వరకు పగటి కాలమందు ధ్యానించుటకై మూడుసార్లు మరియు అదే ధ్యానముకై మధ్యరాత్రి కూడా మేల్కొనుట తనకు వాడుకగా నుండెను.

తాను ఏదైనా సమావేశములో బోధించవలెనన్న పైనుండి శక్తిని పొందేవరకు నిబంధనా దూతతో గంటలుకొలది ప్రార్థనలో పోరాడేవాడు. దేవునితో మాట్లాడిన పిమ్మట ప్రత్యక్షపు గుడారమునుండి బయటకు వచ్చిన మోషేవలె అతడు అప్పుడు సమాజము మధ్యకు వచ్చేవాడు. **“ఆత్మాభిషేకము పొందేవరకూ ప్రార్థనలో కనిపెట్టుటయే అతని విజయ రహస్యము”**. అతడు చింపిరిగుడ్డలతో అసహ్యముగా కనబడుచుండినప్పటికి అనేకులు అతని బోధలు వినుటకు గుంపులుగా వచ్చి, అనేకపర్యాయములు పట్టరాని దుఃఖముతో, కన్నీటితో విలపించెడివారు.

అతడు ఏంగ్లిసెస్ అను ప్రాంతమునకు వచ్చినప్పుడు అక్కడ ఉన్న పది చిన్న బాప్టిస్ట్ సమాజములు నులివెచ్చని మరియు మందకొడి స్థితిలోనుండటయూ మరియు తను ఒక్కడే తప్ప 150 మైళ్ళవరకు తనకు మరో సహకారికూడా లేని పరిస్థితిని అతడు గమనించెను. మొట్టమొదటి ఉద్యమమేదనగా, “ఆ స్థలములన్నిటిలోనూ ఒక దినమును ఉపవాస ప్రార్థనా దినముగా ఏర్పరుచుట” అతితక్కువ కాలవ్యవధిలో తన పరిచర్యలో కలిగిన ఉజ్జీవమును బట్టి తడు ఎంతో తృప్తుడయ్యెను.

ఈ దీవెనకరమైన ఆత్మీయ ఉజ్జీవమును చూచినవారు ఇవాన్స్ యొక్క బోధలచేత ప్రభావితులైన ప్రజలు ఆనందముతో నాట్యమాడేవారని సాక్ష్యమిచ్చిరి. దాని కారణంగా అక్కడి విశ్వాసులు "వెల్ష్ జంపర్స్ (నటులు)" అని ఎగతాళిగా పిలువబడిరి. ఇంకొందరు చెప్పినదేమనగా ప్రజలు భూకంపముచే వణికిన పట్టణస్థులవలె వీధులలోనికి పరుగులెత్తుచూ, నేలమీద పడి ఆర్తనాధాలు చేయుచూ దేవునికి మొఱ్ఱపెట్టేవారు.

1794లో సౌత్‌లో వెస్ట్ బాప్టిస్ట్ అసోసియషన్‌నందు జరిగిన సమావేశమునకు ఇవాన్స్‌గారు ఆహ్వానించబడిరి. ఆ ప్రాంతమునకు దరిదాపు 200 మైళ్ళ ప్రయాణము. ఇవాన్స్‌గారు తన ప్రయాణమును కాలినడకన ప్రారంభించి, దారిపోడుగనా తనదైన శైలిలో ధైర్యముతో బోధించుచూ వెళ్ళిరి. ఆ కూటములు వరుసగా మూడు ప్రసంగములతో మొదలుపెట్టబడవలసియుండగా, వాటిలో చివరి ప్రసంగము ఇవాన్స్‌గారు బోధించవల్సియుండెను. ఆ దినపు కూడిక ఆరుబయట ఏర్పాటుచేయబడెను. ఆ దినము విపరీతముగా వేడిగా ఉండెను. ఇవాన్స్‌గారు లేచి ప్రసంగించుటకు మొదలుపెట్టిరి. 15 నిమిషములు ప్రసంగించారో లేదో. అనేకమంది తమ మోకాళ్ళమీద పడి, కొందరు విలపించుచూ, కొందరు స్తుతించుచూ, మరికొందరు సంతోషముతో చప్పట్లు కొడుతూ గంతులు వేయుట ప్రారంభించిరి. ఈ ప్రక్రియ ఇంతటితో ఆగిపోలేదు. మరుసటి దినము తెల్లవారు వరకు, సాయంకాలమంతయూ, రాత్రంతయూ అన్ని దిక్కులలోనూ ప్రార్థనా పరవశముతో కూడిన పాటలతో దద్దరిల్లినది.

క్రిస్మస్ ఇవాన్స్‌గారికి ఏలాగు ప్రార్థించవలెనో తెలిసియుండుటచే వారు పరిశుద్ధాత్మ శక్తిని ఎరిగియుండిరి. ప్రార్థన అనునది ఏదో వాడుక చొప్పున చేయుట లేదక సామాన్యమైనదిగా భావించక, ఒక బాధ్యతగా ఎంచి ప్రార్థించవలెనని వీరు తలంచిరి. పరిశుద్ధాత్మ మీద అతడు చేసిన ప్రసంగములో అతడు మరుగుచేయబడిన ఈ సత్యమును మరలా మనకు జ్ఞప్తికి తెచ్చెను. "క్రీస్తు ప్రభువు మన పక్షముగా మనము లేకుండా ఒంటరిగా విజ్ఞాపన ప్రార్థన చేస్తున్నారు. అయితే పరిశుద్ధాత్మ దేవుడు ఉచ్చరింపశక్యముగాని మూలుగులతో మనద్వారా విజ్ఞాపన చేస్తున్నారు. మనము లేకుండా వారు ఆ పని చేయరు కానీ ప్రార్థించుట మనలను ఉత్తేజపరుస్తారు. అయినను ప్రార్థించుట మనము చేయవల్సిన పనే ! తన ఇష్టానుసారముగా, తన చిత్తమును జరిగించుటకు మనలో కార్యసిద్ధి కలుగజేస్తారు. అంతేకాని ఆయన ఉద్దేశించి, ఆయనే పనిచేయరు. మనము ఉజ్జీవమును చూడవలెనన్న తప్పక ప్రార్థించవల్సిందే!

ఎడిటర్, రెవ. జేసుదాస్ గారు

అంకిరెడ్డిపాలెం.

# విశ్వాస జీవితము



"పాత్రలన్నియు నిండిన తరువాత ఇంక పాత్రలు తెమ్మని
ఆమె తన కుమారునితో చెప్పగా వాడు మరేమియు లేవని చెప్పెను.
అంతలో నూనె నిలిచిపోయెను" (2 రాజులు 4 : 6)

ఇది ప్రవక్తయైన ఎలీషా జీవితంలో జరిగిన ఒక అద్భుతమైన సంఘటన. నిరాశాజనకమైన స్థితిలో ఉన్న ఒక విధవరాలు అతని వద్దకు వచ్చి, తన ఋణదాతలు తన ఇద్దరు కుమారులను దాసులుగా తీసుకొనివెళుతున్నట్లు అతనితో చెప్పింది. ఆ సమయంలో ఆమె సమస్యకు పరిష్కారంగా ఎలీషా దేవుని శక్తిని ఆమె పరిస్థితిలోనికి తీసుకొనివచ్చాడు. ఆమె వీలైనన్ని పాత్రలను తన స్నేహితులునుండి, తన పొరుగువారి నుండి తీసుకొని రావాలి. తన వద్దనున్న కొద్దిపాటి నూనెతో ఆ పాత్రలన్నిటినీ నింపాలి. ఆ ప్రవక్తను విశ్వసిస్తూ ఆమె ఆ సూచనలను పాటించింది, ఫలితంగా తన అప్పులన్నీ తీర్చగలిగినంతటి పెద్ద పరిమాణంలో నూనెను సంపాదించింది.

నూనెను పరిశుద్ధాత్మనికి సాదృశ్యంగా తీసుకొని పై సంభవం నుండి మనము మూడు ప్రాముఖ్యమైన పాఠాలను నేర్చుకోగలం.

**1. నూనెతో నింపబడక మునుపు పాత్రలు ఖాళీగా ఉండాలి.** అలానే మనము పరిశుద్ధాత్మునిచే నింబడక మునుపు మన జీవితాలనుండి స్వయం, స్వార్థం పాపం అనేవన్నీ తీసివేయబడి మన హృదయాలు ఖాళీగా ఉంచబడాలి (ఎఫెసీ 5:18)

**2. ఖాళీ పాత్రలు ఉన్నంతవరకు నూనె ప్రవహించింది.** ఇంకా ఎక్కువ ఖాళీ పాత్రలు ఉండివుంటే, ఇంకా ఎక్కువ నూనె ప్రవహించేది కదా ! ఎన్ని ఖాళీ పాత్రలు ఉన్నప్పటికీ, వాటన్నిటిలో నూనె నింపబడుతుంది. "నేను మాటలాడినను సువార్త ప్రకటించినను, జ్ఞానయుక్తమైన తియ్యని మాటలను వినియోగింపక, పరిశుద్ధాత్మయు దేవుని శక్తియు కనుపరచు దృష్టాంతములనే వినియోగించితిని" (1 కొరింథీ 2:4) అని పలికి అనేకులను క్రీస్తు వద్దకు నడిపించి పరిశుద్ధాత్మని శక్తితో నింపబడేలా చేసిన అపొస్తలుడైన పౌలులా మనంకూడా "ఖాళీ పాత్రలు" అయిన అనేకులను క్రీస్తు వద్దకు నడిపించివారు పరిశుద్ధాత్మని శక్తితో నింబడేలా చేస్తే ఎంత బాగుణ్ణు !

**3. నూనె ప్రవహించడం ఆగిపోని జీవితం ఈ లోకంలో ఒకటుంది.** అదే ప్రభువైన యేసు జీవితం. ఆయన జీవితంలో పరిశుద్ధాత్ముని శక్తి ఒక్క క్షణం కూడా ఆగిపోలేదు. అవును, ఆయన జీవితంలో పరిశుద్ధాత్ముని శక్తి నిరంతరం ప్రవహిస్తూనే ఉంటుంది. అందుకే ఆయన ప్రతి తలంపులోను, ఆయన ప్రతి మాటలోను, ఆయన ప్రతి క్రియలోను దేవుడు మహిమపరచబడుతూ వచ్చాడు. ప్రభువైన యేసుతో బాప్తిస్మమిచ్చు యోహాను పలికిన మాటలను ఒక్కసారి గమనించు : "దేవుడు తాను పంపిన వానికి కొలతలేకుండ ఆత్మననుగ్రహించును గనుక ఆయన దేవుని మాటలే పలుకును. తండ్రి కుమారుని ప్రేమించుచున్నాడు గనుక ఆయన చేతికి సమస్తము అప్పగించియున్నాడు" (యోహాను 3:34, 35)

**సబ్ ఎడిటర్**

**పాస్టర్. మార్త జేసుదాసు** B.Th., B.D.,

## భార్యా భర్తలు ఒకరిపట్ల ఒకరు ఎట్లుండవలెను?

1. ఒకరితో ఒకరు అన్ని పరిస్థితులలోను యదార్థంగా జీవించాలి
2. ప్రతి విషయములోను ప్రేమకు ముఖ్య స్థానం ఇవ్వాలి.
3. పరిస్థితులను అర్థంచేసుకొని ప్రవర్తించే విశాల మనస్సు ఉండాలి.
4. అన్నీ విషయాలలో త్యాగము చేయుటకు సిద్ధముగా ఉండాలి.
5. ఇంటిలో స్నేహం కలిగి కలిసిమెలిసి మాట్లాడుకోవాలి.
6. ఇరువురు కలిసి క్రమంగా ప్రార్థన చేయాలి.
7. ఒకరి తప్పులు ఒకరు మన్నించి, మరిచిపోవాలి.
8. ఇరువురు స్వంత చిత్తములను విడిచి, దేవుని చిత్తము చేయాలి.
9. భార్య విధేయురాలిగా, భర్త ప్రేమికుడుగా ప్రవర్తించి ప్రేమ కలిగి జీవించాలి.
10. భార్య, భర్తల మధ్య త్యాగపూర్వకమైన నిస్వార్థప్రేమ ఉండాలి

**సబ్ ఎడిటర్**

**పాస్టర్. మార్త జేసుదాసు** B.Th., B.D.,

# జయ జీవితము



క్రైస్తవులనేకులు పరిశుద్ధ జీవితములలో నుండి పాపమునకు లోనైయుండుట విచారకరము. శోధన నెదిరించి దేవునితో ఎడతెగని సహవాసము కలియుండగలిగిన యెడల తమకు గలిగినదంతయు సంతోషముతో యిచ్చువారును ఉన్నారు. యేసు క్రీస్తును తమ రక్షకునిగా నంగీకరించి మారుమనస్సు పొందుటకంటే ఎక్కువ అనుభవములేని స్త్రీ పురుషులు వేలకొలదిగా నుండట విచారకమైనదియు, ఎల్లరెరిగిన విషయమునై ఉన్నది. వారి జీవితములలో క్రీస్తు యెడల ఉండవలసిన ప్రధాన ఆశ లేదు. వారి అనుభవము జయాపజయములతో గూడినదైయున్నది. నేడు పర్వత శిఖరముపై నుందురు, రేపు లోయలో నుందురు. కానాను విశ్రాంతికి బదులు అరణ్య ప్రయాణమున, రోమా ఎనిమిదవ అధ్యాయమునకు బదులు ఏడవ అధ్యాయమును అనుభవముగా గలిగియున్నారు.

జీవితము సరిగా నుండి వారి జీవితమందెట్టి ఆటంకమును లేనియెడల వారి జయము పరిపూర్ణమైనదై యుండును. అయితే ఏదైన కష్టము గలిగిన యెడల, వారి ఏర్పాట్ల ప్రకారము జరుగక వారికేదైన ఆటంకము వచ్చినయెడల, వారి జీవితములో చీకటి క్రమ్మినయెడల, తొందరలు ఆపదలు వారిని చుట్టుకొనిన యెడల వారికి జయము కలుగదు. సాయంకాలపు నక్షత్ర కాంతివంటి సాధారణ జీవితము గాక మధ్యాహ్నకాలపు సూర్యుని కాంతివంటి ప్రకాశమానమగు జీవితమొకటి గలదు. అట్టి జీవితము కొరకు బహుగా నిరీక్షించి, దాని ననుభవించలేక అసంతృప్తిచెంది, నిరాశ చెందినవారనేకులు గలరు.

## 1. చింత, తొందరలనుండి విడుదలనొందివా ?

చింతించుట పాపము. "దేనిని గూర్చి చింతపడుకుడి" (ఫిలిప్పీ 4 :6) "మీ ప్రాణమును గూర్చి చింతింపకుడి". (మత్తయి 6:25-34). గనుక చింతించుట దేవుని ఆజ్ఞను మీరుటయైయున్నది. చింత నమ్మికలేకుండుటను సూచించుచున్నది. "చింత

దేవుని నమ్ముకుండుటవలన పెట్టబడిన నిష్ప్రయోజన భారము”ని ఒకాయన చెప్పెను. యేసు ఎన్నడును చింతించలేదు. ఎట్టి పరిస్థితులయందైనను యేసు జీవితము నిమ్మళముగా నుండి శాంతి, నమ్మకములతో గూడినదైయుండెను. తుఫాను లేచుచుండినను ఆయన తలగడపై నిద్రించుచుండెను.

## 2. అధైర్యము నిరాశల నుండి విడుదలనొందితివా ?

అధైర్యము ! అది సాతాను యొక్క బలమైన ఆయుధము. ఇశ్రాలయేలీయుల అరణ్య ప్రయాణములో అది తరచుగా వాడబడినది. నేడు, నిరాశచెంది, అధైర్యపడి తమ సంతోషమును, నమ్మకమును, నిరీక్షణను పోగొట్టుకొనిన క్రైస్తవులనేకులు గలరు. అయితే యేసు ఎన్నడును నిరాశచెంది అధైర్యపడలేదు.

## 3. ఓర్పులేనితనము, అసంతృప్తినుండి విడులనొందితివా ?

స్వల్ప విషయములు నాకు కోపము పుట్టించి నన్ను తొందరపెట్టునా ? నేను తృప్తిలేకయున్నానా ? నా స్థితిని గూర్చి సణుగుచున్నానా ? (ఫిలీప్పీ 4 :11) ఇదియే అరణ్య ప్రయాణములో ఇశ్రాయేలీయులను చిక్కులబెట్టిన పాపమై యుండెను. యేసు ఎన్నడును కోపపడినట్లుగాని అసంతృప్తి చెందినట్లుగాని కనబడలేదు.

## 4. కోపము, అసూయ నుండి విడుదలనొందితివా ?

నా హృదయములో అసూయ, పగ, ద్వేషము, శత్రుత్వము ఉన్నవా ? నేను విరోధములు పెట్టుకొని సమాధానము లేక యున్నానా ? నేనింకను కోపపడుచున్నానా ? అట్టి హృదయము యేసుకు లేదు.

## 5. ఓర్వలేనితనము, గర్వము నుండి విడుదలనొందితివా ?

నాకంటె మరియొకడు శ్రేష్ఠుడుగా నెంచబడినయెడల నేను ద్వేషము గలిగి అసూయపడుచున్నానా ? నాకంటె బాగుగా ప్రార్థన చేయగలవారిని, మాట్లాడగలవారిని, మంచి పని చేయువారిని నేను సహించలేకయున్నానా ? నా స్థితి నాకు కలిగియున్నవాటినిబట్టి నేను గర్వించుచున్నానా ? వీటిలో నొక్కటియైనను యేసుకు లేకుండెను.

## 6. కామము, అపవిత్ర తలంపులనుండి విడుదలనొందితివా ?

అపవిత్రము, అపరిశద్ధమునగు తలంపులను నా హృదయములో ఉంచుకొందునా ? కామపు, చెడు అలవాట్లకు నేను అలవాటుపడియున్నానా? మనమట్టిది

యేసు హృదయములో చూడగలమా ?

ఇంతకు ముందు ఏదైన జయము కలిగినయెడల అది ప్రయత్నము లేకుండగనే జయము కలుగును. ఇప్పుడు పోరాటము నీది కాదు, వేరొకరిది. ఇప్పుడు పోరాడునది నీవుకాదు, వేరొకరు "శత్రువు వరదవలె వచ్చినప్పుడు" ప్రభువు యొక్క ఆత్మ వారికెదురుగా నొక ధ్వజము నెత్తును". ఇప్పుడు శత్రువు నెదుర్కొనుటకు ఆత్మ బయలుదేరునని గుర్తింపుము. నేను ధ్వజము చాటున దాగుకొందును. రక్షింపబడిన ఒక బాలిక తన హృదయములో యేసు ఉన్నాడని చెప్పెను. సైతాను ద్వారము తెరవమన్నప్పుడు నీవేమి చేయుదువని ఒకరు ఆమెను అడుగగా " నేను యేసును పంపెదను" అని ఆమె బదులు చెప్పెను. ఆమె రహస్యము నెరిగియుండెను. "యెహోవా నేడు మీకు కలుగుజేయు రక్షణను మీరు ఊరక నిలుచుండి చూడుడి". ధర్మశాస్త్ర నీతి యిప్పుడు నెరవేర్చబడినది. ఇది మన వలన కాదు గాని మనలో పరిశుద్ధాత్మ ద్వారా జరిగినది. (రోమా 8 : 4)

– ఎడిటర్, రెవ. జేసుదాస్ గారు

అంకిరెడ్డిపాలెం.

<u>వచ్చేవి పోయేవి మూడు</u>

1, పేదరికం 2. వ్యాధి, 3. ఐశ్వర్యం

<u>పోతే రానివి మూడు</u>

1. కాలం, 2. యవ్వనం 3. పరువు

<u>తీసుకు పోనివి మూడు</u>

1. అందం 2. ఆస్తి 3. బాంధవ్యం

<u>వస్తే పోనివి మూడు</u>

1. కీర్తి 2. జ్ఞానం 3. విద్య

<u>వెంట వచ్చేవి మూడు</u>

1. మంచితనం 2. పాపం 3. పరలోకం

**సబ్ ఎడిటర్**

**పాస్టర్. మార్త జేసుదాసు** B.Th., B.D.,

# అద్భుతాలు



అద్భుతాలు, స్వస్థత యందు నీకు అశక్తి ఉందా ? అద్భుతాలు పొందుటకు వెంబడించుట లేక క్రియాశీలత విశ్వాసమునకు ముఖ్యాంశము. విశ్వాసములో మూడు ముఖ్యమైన క్రియాశీలక అంశాలు ఉన్నాయి.

మొదటిది విశ్వాసము చూచును ఆశించే ప్రతిఫలము కోసము నిరీక్షణ కావాలి. దర్శన ముండాలి. దాని కొరకు ఎదురుచూడాలి. రెండవదిగా విశ్వాసము పలుకును. ఎదురుచూస్తున్న ఫలితాన్ని నోరు తెరచి విశ్వాసంతో ఒప్పుకోవాలి. వెలిచూపుతో చూడని దానిని గూర్చి మాట్లాడటమే విశ్వాసాన్ని ఆచరించడము. మూడవదిగా విశ్వాసము చేయును ఆశించే ఫలితము కొరకు పురోగమించాలి. దానిని వెంబడించాలి.

విశ్వాసము ద్వారా అద్భుత కార్యాలు జరుగుతాయి. నీవు ఎప్పుడైతే దేవునిని చురుకుగా వెదకుతావో అప్పుడు నీవు ఆచరణలో పెట్టగలవు. కాబట్టి దేవుని వెదకు వారి జీవితాలలో అద్భుతాలుజరుగుతాయి.

ఒక రోజు రాత్రి నలుగురు వ్యక్తులు చెముడు నుండి స్వస్థత పొందాలని ప్రార్థనకు వచ్చారు. అయితే ఇద్దరు మాత్రమే స్వస్థత పొందారు. మిగిలిన యిద్దరు పొందలేదు. ఎందుచేత ఈ విధంగా జరిగిందని నన్ను నేను పరీక్షించుకున్నాను. కొన్ని రోజుల తరువాత స్వస్థత పొందిన ఇద్దరిలో ఒకని గూర్చి నాకు తెలిసింది. ఈ యౌవనస్థుడు ప్రార్థనకు వచ్చేముందు తన తల్లితో “అమ్మా ! ఈ రాత్రి నేను స్వస్థపడతాను” అని చెప్పాడు. అతని నమ్మకాన్ని చూచి ఆశ్చర్యపోయిన తల్లి అన్యమనస్కంగానే అతనితో ఇటువంటి విషయంలో దేవుని యందు అచంచలమైన విశ్వాసము ఆయన చిత్తము, ఆయన సమయమునందు విశ్వాసముంచాలని ప్రోత్సహించింది.

చాలమంది దేవుని శ్రద్ధగా వెదుకుట వలన అద్భుతాలు పొందటం నేను గమనించాను. బైబిలు గ్రంథంలో దేవుని శ్రద్ధగా వెదికి ఆశీర్వాదాలు పొందిన అనేకమందిని మనము చూడగలము. మత్తయి 4:29లో పేతురు నీటిమీద నడిచాడు పడవలో నున్న పంద్రెండుమందిలో పేతురికే ఇటువంటి అతీత సంభవం జరిగింది. శిష్యులు ఏదో దెయ్యంలాంటి ఆకారం నీటిమీద ఉండడం చూచారు. పేతురైతే యేసయ్య స్వరాన్ని విన్నాడు ఆయనను చూసాడు విశ్వాసం చూస్తుంది. తరువాత పేతురు రెండవ మెట్టు తీసుకున్నాడు. అతడు యేసయ్యతో మాట్లాడాడు. ఆయన అంగీకారాన్ని అడిగాడు.

పెద్ద తప్పులు చేయకుండా ఎప్పుడూ గొప్పవాడు కాలేడు.

"ప్రభువా, నీవే అయితే నీళ్ళమీద నడిచి నీ యొద్దకు వచ్చుటకు నాకు సెలవిమ్మని ఆయనను అడిగెను". విశ్వాసం పలుకుతుంది. యేసు పేతురుతో "రా"అనే ఒక్క మాట మాత్రమే అన్నాడు. ఇక్కడే మనజ్ఞాన విశ్వాసానికి అడ్డుతుగులుతుంది. ఎందుకు ; ఎలాగ ? అని మనము జ్ఞాన యుక్తంగా ప్రశ్నిస్తుంటాము.

కానీ విశ్వాసం చేస్తుంది. పేతురు పడవలో నుండి కాళ్ళు నీటిమీద పెట్టాడు. నీటిమీద నడిచాడు. పేతురు దేవునిని వెదికాడు. కాబట్టే అద్భుతాన్ని పొందాడు.

మత్తయి 9:22లో పండ్రెండేండ్ల నుండి రక్త స్రావ రోగముతో బాధపడుతున్న స్త్రీని గూర్చి చదువుతాము "నేను ఆయన పై వస్త్రము మాత్రమే ముట్టితే బాగుపడతాను." అని తనలో తాను అనుకుంది. స్వస్థతకు సంబంధించిన దర్శనాన్ని ఆమె చూచింది. తనలో తాను పలికింది. వెంటనే చేసింది. జనాన్ని తోసుకుంటూ యేసును ముట్టుకుంది. స్వస్థత పొందుకుంది.

మత్తయి 20:30 లో యేసు ఆ మార్గము గుండా వెళుతున్నాడని ఇద్దరు గ్రుడ్డివారు విన్నారు. వారు స్వస్థతకు సంబంధించిన దర్శనాన్ని పొందారు. అప్పుడు వారు, "ప్రభువా, దావీదు కుమారుడా మమ్ము కరుణింపుము" అని కేకలు వేసిరి. చుట్టూ నున్న జనులు వారిని ఊరకుండుమని గద్దించారు. అయితే 31వ వచనంలో వారు యేసును లక్ష్యము పొందే వరకు మరి బిగ్గరగా కేకలు వేసారు. వెదకటం అంటే అదే. వెంబడించటం అంటే అదే వారు అద్భుతాన్ని పొంది వెళ్ళినట్లు బైబిలు తెలుపుతుంది.

నీవు దేవుని వెంబడిస్తున్నప్పుడు మాములు స్థితి నుండి బయటకు వస్తున్నావు. నీకు నిందలు ఎదురు కావచ్చు. నీకు చివాట్లు పెట్టవచ్చు. దేవుని రాజ్యంలోనికి ధైర్యంగా, బలవంతంగా జొరబడాలి అని బోధింపబడాలి. ప్రోత్సహించబడాలి. లూకా 5 : 18-25లో నున్న ఉదాహరణ నాకు చాల ఇష్టం. పక్షవాతంలో నున్న వ్యక్తి, యేసును వెంబడిస్తూ, అతని స్నేహితుల ద్వారా ఇంటి కప్పుగుండా క్రిందికు దించబడతాడు. 20వ వచనంలో యేసు వారి విశ్వాసాన్ని చూచి, ఆ వ్యక్తిని స్వస్థపరిచాడు. ఈ దృష్టాంతము, మన విశ్వాసాన్ని ఇతరులు విశ్వాసంతో జోడించుట ద్వారా, వారు అద్భుతం పొందేలా సహాయ పడగలం అని తెలియజేస్తుంది. ఈ ఉదంతంలో మాదిరిగా కొన్ని సమయాలలో అద్భుతం పొందుటకు, నీవు కప్పు తీయవలసి వస్తుంది. లేక ఇతరులకు సహాయ పడవలసి వస్తుంది.

ఇంటి పై కప్పును తిరిగి బాగుచేయగలము అని జ్ఞాపముచుకో. నీవు అద్భుతాన్ని వెంబడించు తుదకు విశ్వాసం నా హృదయంలో రేకెత్తించబడినదని గ్రహించినప్పుడు, పై కప్పును పెరికివేయి, చొరబడు, దేవుని దగ్గర నుండి జవాబు పొందు.

**సబ్ ఎడిటర్ : పాస్టర్. మార్త జేసుదాసు** B.Th., B.D.,

# 100 మార్కులు





పరలోకములో ప్రవేశించుటకు తొందరపడిన ఒకనిని గేటు వద్ద నిలబడమని దేవుని దూత ఆపెను. నిన్ను నేను ఎందుకు లోపలికి అనుమతించవలెను? జవాబును 10 వాక్యములలో చెప్పాలి. 100 మార్కులు పొందితేనే లోపలికి అనుమతించబడుదువు అనెను. అతడు జవాబు చెప్పటం ప్రారంభించెను. "నేను క్రమము తప్పక ప్రతి ఆదివారము ఆలయమునకు వెళ్ళితిని". దేవదూత 2 మార్కులు వేసెను. "సబ్బాతు బడిలో 10 సంవత్సరాలు ఉపాధ్యాయునిగా ఉంటిని". దానికి 5 మార్కులు లభించెను. ఇంక ఏమేమి చేశానని ఆలోచించి క్వయర్ పార్టీలో కలసి క్రిస్మస్ కేరల్ పాడానని చెప్పినప్పుడు మరో 2 మార్కులు దొరికెను.


ఇలాగు తాను మార్కులు పొందిన యెడల తాను పరలోకములో ప్రవేశించలేడని గ్రహించినప్పుడు వణుకు పుట్టెను. అప్పుడు ఆయన, "అయ్యా, **"దేవుని కృపచేత నేను రక్షింపబడియున్నాను",** అది నా వలన కలిగినది కాదు, దేవుని వరమే ! క్రీస్తు యేసు యొక్క రక్త పుణ్యతను బట్టి..."ఆయన చెప్పి ముగించుటకు ముందుగానే పరలోక ద్వారములు తెరువబడెను. దేవుని దూత "వంద మార్కులు" అని పలికెను. అతడు ఉత్సాహముతో లోపలికి ప్రవేశించెను.

''అయిననూ దేవుడు కరుణా సంపన్నుడైయుండి మనము మన అపరాధములచేత చచ్చినవారమై యుండినప్పుడు సయితము మన యెడల చూపిన తన మహా ప్రేమచేత మనలను క్రీస్తుతో కూడా బ్రతికించెను. కృపచేత మీరు రక్షింపబడియున్నారు" ఎఫెసీ 2 : 4,5)

– సిస్టర్. హవీల ప్రమోదిని

అంకిరెడ్డిపాలెం.

# యేసుక్రీస్తు జన్మదినాన్ని కొనియాడ రారండి



జన్మదిన వేడుకలు చాలా సంతోషాన్నిచ్చే సంఘటనలు. సహజంగా మనలను ప్రేమించి గౌరవించే బంధువులను, స్నేహితులను జన్మదిన వేడుకులకు పిలుస్తాం. అయితే గొప్ప నాయకుల జన్మదిన్నాన్ని కొన్ని వేలకొలది ప్రజలు చేరి జరుపుకొంటున్నారు. గాంధీజీ లాంటి ప్రసిద్ధులైన నాయకుల జన్మదినాన్ని భారత ఉపఖండమంతా జరుపుకొంటున్నారు. ఈ రోజులన్ని సెలవు దినాలుగా పరిగణిస్తున్నాము.

ఎందువలన ప్రసిద్ధులైన వ్యక్తుల జన్మదినాన్ని గొప్పగా జరుపుకుంటున్నాము ? వారి జీవితాల్లో వారు సాధించిన గొప్ప కార్యములను తలంచి మనం అలాగు జరుపుకొంటున్నాము. అయితే ఊయలలో నిద్రించే ఒక చిన్న బాలుడును చూసి ఇదిగో ఒక గొప్ప చిత్రకారుడు. ఇతడు గొప్ప కవి లేక శాస్త్రవేత్త అని ఎవరూ చెప్పలేదు. అయితే యేసుక్రీస్తు జన్మించిన దినము ఆశ్చర్యంగా, అనాదిగా అదృశ్యుడుగానున్న ఆయన శరీరధారిగా మానవ అవతారమెత్తిన అద్భుతాన్ని తలంచి మనం ఆయన జన్మదినాన్ని జరుపుకుంటున్నాము. వేల సంవత్సరముల తరబడి ఆయన పుట్టుక దినమును అన్ని దేశాలవారు కొనియాడునట్లు యేసు ప్రభువు ఏమి చేశాడు ; ఆయన ఏ రంగంలో పని చేసి గొప్ప వ్యక్తిగా కనబడ్డాడు ? సమస్త దేశములవారు ఆయనకు నమస్కరించి అంజలి అర్పించుచున్నారు. ఆయన ఏ యుద్ధము చేయలేదు. ఏ పుస్తకమును వ్రాయలేదు. ఏ నూతన క్రీడను కనుగొనలేదు. ఆయన ముప్పది మూడు సంవత్సరములు వయస్సులో సిలువమీద మరణించినది మాత్రమే మనకు తెలుసు. అవును, ఆయన సాధారన మనిషిగానే కనబడ్డాడు. అయితేనేం ఆయన నిజదేవుడుగాను నమ్మకమైన మనుష్యునిగాను గుర్తింపబడ్డాడు. ఆయన దేవుడుగా వుంటూనే మనుష్యుడైనాడు. ఆయన దయనీయమైన స్థితిలో, నిస్సహాయ స్థితిలో శిశువుగా పశువుల పాకలో కన్య మరియ తనయుడుగా పరిశుద్ధాత్మ ప్రభావముతో అవతరించాడు.

ఇలాంటి కార్యము మునుపెన్నడు జరిగియుండలేదు. ఇకమీదట జరుగబోదు. ఆయన కాలముల మధ్యవర్తిగా తగిన సమయమున అవతరించాడు. దీనిని నీవు నమ్మకలేకపోతున్నావా ; అవును దీనినే శాస్త్రీయంగా వివరించడానికి వీలులేక పోవచ్చును. కాని ఇది నిజంగా జరిగిన ఒక సంఘటన. చరిత్ర చవిచూసిన వంశావళి. అందుచేతనే యేసు ప్రభువు జన్మదినాన్ని అందరూ సంతోషంగా జరుపుకొంటున్నారు.


యేసుక్రీస్తు ఎందుకొరకు మానవునిగా జన్మించాడు ? మానవుడు దేవునికి విరోధంగా పాపము చేసినందున సర్వమానవాళిని నిత్య నాశనమునకు గురి చేయకుండా, దేవుడు మనుష్యులను ప్రేమించి తన ఏకైక కుమారుని ఈ లోకానికి పంపించాడు. ఆయన మానవుల పాపములను, పాప శిక్షను తన మీద వేసుకొని సిలువలో త్యాగరూపంగా తన ప్రాణమును అర్పించారు.

మానవుడు పాపము చేసినందువలన ఆయన మానవరూపము దాల్చవలసి వచ్చినది. సర్వలోకము యొక్క నిత్య శిక్షను ఆయన వహించవలసి యున్నందున ఆయనే మానవుడుగా అవతరించవలసి వచ్చినది. నీవుకూడా మన రక్షకుడును, ప్రభువును స్నేహితుడును, దేవుని కుమారుడైన యేసుక్రీసుని చేరి నమస్కరించి, ఆయన యొక్క ప్రతిష్ఠను పాడి ఆయన యొక్క త్రియేకత్వమును ప్రతిదినము ఆరాధించ రారండి.

“పాపుల రక్షించుటకు క్రీస్తు యేసు ఈ లోకమునకు వచ్చెను అను వాక్యము నమ్మదగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదియునై యున్నది (1 తిమోతి1:15)

మీరు యేసుక్రీస్తును మీ స్వంత రక్షకునిగా అంగీకరించినట్లయితే సంతోషంగా జీవించవచ్చును.

**క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలతో!!!**



ప్రభు మోసెస్ మైదుకూరి
సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, హైదరాబాద్

# ఇశ్రాయేలు దేశపు చిన్నది

యేసే జవాబు అనే ఈ ద్విమాస పత్రిక పాఠకులకు మన ప్రభువును, లోక రక్షకుడైన యేసుక్రీస్తు నామములో మీకు "షాలోం"

II రాజులు 5 : 2 "సిరియనులు గుంపులు గుంపులుగా బయలుదేరి ఇశ్రాయేలు దేశము మీదికి పోయివుండిరి. వారచ్చటనుండి చిన్నదాని చెరగొని తేగా, అది నయమాను భార్యకు పరిచారము చేయుచుండెను " ఈ లేఖన భాగంను మనం గమనించినప్పుడు దీనిలో మనకి సిరాయారాజు సైన్యాధిపతి అయిన నయమాను కనబడతాడు. ఆయనకి మనం గమనించినప్పుడు దీనిలో మనకి సిరియారాజు సైన్యాధిపతి అయిన నయమాను కనబడతాడు. ఆయనకి అన్ని విషయాలలో రాజు దగ్గర ఘనత ఉంది. అతడు మహా పరాక్రమశాలిగా ఉన్నాడు కాని అతనికి కుష్ఠ రోగం ఉంది. ఆ రోజుల్లో కుష్ఠరోగం ఉన్నవారు ఊరి బయట ఉండాలి. (లేవీ 13:46) కాని నయమాను అనే కుష్ఠరోగి మాత్రం అతని ఇంటిలోనే ఉన్నాడు. అతనికి కుష్ఠరోగం ఉంది అతని భార్యకి, రాజుకి తప్ప ఎవరికి తెలియదేమో. కాని ఇశ్రాయేలు దేశపు చిన్నది అతని భార్యకు పరిచారము చేస్తుంది. నయమాను ఇంటిలోనే ఉంటుంది. కాని ఎప్పుడు చూసిందో నయమానుకి కుష్ఠరోగం ఉంది అని చూసింది. చూచిస ఆమె ఆ సంగతి ఎవరికి చెప్పలేదు. కాని అతని  యజమాని భార్య దగ్గరకి వెళ్ళి చెప్తుంది. II రాజులు 5 : 3లో "నా యజమానుడు "షోమ్రోనులోనున్న ప్రవక్త దగ్గర ఉండాలని కోరుచున్నను" ఆమె తన యజమాని యొక్క గుట్టు దాస్తుంది. ఆమెలో ఉన్న మంచి లక్షణం తన యజమాని యొక్క మేలు కోరింది.

ప్రస్తుత పరిస్థితులలో చాలామంది యౌవన బిడ్డలు తమ తల్లిదండ్రులు మేలుకోరే విధంగా ఉండడం లేదు. ఈ చిన్నది అయితే అతడు నాకు అన్నంపెట్టుచున్నాడు అని కృతజ్ఞత కలిగి, తన ఇంటిలో నన్ను ఉంచుకుంటున్నాడు అన్న ఆలోచనతో "తన యజమాని యొక్క మేలు కోరింది. ప్రియ సహోదరి, సహోదరుడా నీ జీవితంలో నీ తల్లిదండ్రి నీకు యజమానులగా ఉండగా నిన్ను కని, పెంచి, పెద్దచేసి విద్యా బుద్ధులు నేర్పించి సమాజంలో నిన్ను ఒక ఉన్నతమైన వ్యక్తిగా నిలబెట్టుకోవాలని వారు ఎంతో కష్టపడుచుండగా నీవైతే వారి మాటలను లెక్కచేయకుండా నా యిష్టం అని ఇష్టానుసారంగా జీవిస్తున్నావా ? చిన్న వయస్సులో వ్యసనాలు, వ్యభిచారాలు, వయస్సుకి మించిన పనులు చేస్తూ నీ తల్లిదండ్రులును విసిగిస్తున్నావా ? అలా చేస్తే మేలు కాదు నీ వలన నీ తల్లి దండ్రులకు సంతోషం, ఆనందం కలిగే విధంగా వారి మేలు కోరి

వారికి అన్నీ విషయములలో లోబడి జీవించాలి. ఇశ్రాయేలు దేశపు చిన్నది అతని మేలు కోరి ప్రవక్త అయిన ఎలీషా దగ్గరకు పంపిస్తుంది. నా ఏలినవాడా ప్రవక్త దగ్గర ఉండాలని కోరుచున్నది. ప్రియ యౌవనబిడ్డా ఎన్ని రోజులుగా, సంత్సరాలుగా దేవుని మందిరంలో ఉంటున్నావు. నీకు దేవుడు ఇచ్చే రక్షణ తెలుసు, ఆశీర్వాదం అయితే నీవు ఎంత మందిని దేవుని వద్దకి నడిపించావు. . ఆ చిన్నది దేవుని గూర్చిన జ్ఞానం కలిగి ఉంది. భయం కలిగి యుండి, దేవున్ని మహిమపరిచే విధంగా తన దేవున్ని ఇతరులకు పరిచయం చేస్తుంది. మరి నీవు ? నీ స్నేహితులకి యేసుక్రీస్తుని గూర్చిన పరిచయంచేయగలగుతున్నావా ? నీ రక్త సంబంధులు, నీ తల్లిదండ్రులు, నా అనుకున్నవారు అందరూ ఆయన సన్నిధిలో ఉండాలని కోరుచున్నావా ? ఆ చిన్నది " ప్రవక్త దగ్గర ఏలినవారు ఉండాలని కోరుచున్నది. నీవారందరు పరలోక రాజ్యంలో ఉండాలి అని నీవు కోరుకోవాలి. వారికి వాక్యం చెప్పగలగాలి, వారికోసం ప్రార్థించగలగాలి. ఆమెకు తెలుసు యెహోవా దేవుడే దేవుడు అని ఆయన తప్ప మరొక దేవుడు లేదు అని ఆమె నమ్ముతుంది. తన యజమానుడు ప్రవక్త దగ్గర ఉంటే అతడు బాగుపడతాడని విశ్వాముంచుతుంది. ఈ రోజుల్లో అనేకమంది పాపము అనే కుష్టురోగంలో ఉన్నారు. అది తగ్గాలంటే ఏ హాస్పటల్‌లో మందులేదు. దానికి ఒక్కటే మార్గం అదే యేసు రక్తం. కొన్ని వేల సంవత్సరాల క్రితం యేసు క్రీస్తు మానవ రూపంలో ఈ లోకానికి వచ్చి తన రక్తం అంతటి నీ మానవాళి పాప ప్రాయశ్చిత్తార్థం కలువరి శిలువలో బలిగా అర్పించబడి, సమాధి చేయబడి, మరణాన్ని జయించి తిరిగి లేచాడు. ఆయన రక్తంలో మన పాపములకు విడుదల, విమోచన కలుగుచున్నది కనుక ఈ విషయం చాల మందికి తెలియదు కనుక "యేసు రక్తాన్ని " ఆయన ఇచ్చే రక్షణను" ఇతరులకి పరిచేయించవలసిన భాధ్యత మనందిరిమీద ఉన్నది. ఆ చిన్నదాని విశ్వాసాన్ని బట్టి నయమాను కుష్టురోగం తగ్గినట్లు నీ విశ్వాసం బట్టి కనీసం మన కుటుంబం వారినన్న రక్షించుకుందాం.



దేవుని యందు నిజమైన విశ్వాసం కలిగి ఆయనను ఇతరులకి పరిచయం చేస్తూ కుటుంబానికి, సంఘానికి దేశానికి, సమాజానికి మనం గూడా ఆశీర్వాద కారణంగా మారదం " ఆ చిన్నది నయమాను కుటుంబానికి ఆశీర్వాదకారణంగా మారింది". ఆమేన్

ఇట్లు ప్రభు కృపలో
పాస్టర్ కృపాకర్ గారు, సెల్ - 9959951441

# Topic - WONDERFUL
# Christmas Message

The life of Lord Jesus is wonderful. His birth, childhood, words, deeds, death and resurrection are all wonderful. The officers said, "Never man speak like this man" John 7 : 46. Pontius Pilate, Roman governor Judea said, "I find in him no fault at all" John 18 : 38. The centurion said, "Truly this was the Son of God" Mat 27 : 54

He became a man so that we can become the children of God. At the time of His birth He troubled the king. At His childhood He surprised the Scholars at temple. He despised natural laws and physical laws. He walked on water. Calmed the troubled sea. Healed thousands without\ medicines and surgery.

He wrote no book but every library in the world is filled with the books written about Him. He never wrote any Hymn but there are countless hymns written praising Him. Satan could not vanquish Him. Grave could not hold Him.

Really, He is wonderful. Isa 9 : 6



**Mr. Philip P. Bennie,**
Hyderabad

**మీరుకూడ పాలి భాగస్తులు ఎందుకు అవ్వకూడదు?**

"తొలకరి వాన" టి.వి. పరిచర్య అనేకమందికి ఆశీర్వాదకరంగా ఉన్నది
ఈ పరిచర్యలో మీరు పాలిభాగస్థులు అవ్వండి అనేక ఆత్మలను
రక్షించడానికి మీ వంతు సహకారం అందించండి స్పాన్సర్
చేయాలనుకుంటున్నవారు మమ్ములను సంప్రదించగలరు
మా ఫోన్ నెం. 9052415719, 9391130945

తన తప్పును తెలుసుకోలేని వారు పైకి వెళ్ళలేరు.

## అద్భుత సాక్ష్యం

నా పేరు రోజారాణి నేను విజయవాడలో వుంటాను. నేను టి.వి.లో "తొలకరివాన" వాక్యం విన్నాను. పాస్టరు మార్త జేసుదాసు గారి వర్తమానము విని ఫోన్‌లో నా ఉద్యోగ విషయమై ప్రార్థన చేయించుకొనగా పాస్టరు మార్త జేసుదాసు గారు నా కొరకు ప్రార్థించి తప్పక నీకు దేవుడు ఉద్యోగమిస్తాడని చెప్పారు. వెంటనే దేవుడు నాకు ఉద్యోగం ఇచ్చాడు. అందునుబట్టి దేవునికే మహిమ ప్రార్థించిన సేవకురాలికి వందనాలు.

# మార్నింగ్ ప్రేయర్ సెల్

ప్రతిరోజు ఉదయం 5గం.నుండి 6గం. వరకు మీ కొరకు ఏర్పాటు చేసియున్న మార్నింగ్ ప్రెయర్ సెల్ 12మంది ప్రార్థన యోధులతో మరియు రెవ. జేసుదాసుగారు, మార్త జేసుదాసు గారు (తొలకరి వాన) మీతో ముఖాముఖిగా మాట్లాడి మీ సమస్యల కొరకు ప్రార్థన చేస్తారు. ఫోన్ చేసి మీ సమస్యల నుండి విడుదల పొందగలరు

## అద్భుత సాక్ష్యం

నాపేరు సెల్వీ నేను ముంబయిలో వుంటాను. "టి.వి.లో తొలకరి వాన" వాక్యం విని ఫోన్ చేసి నా ఆరోగ్యం గురించి ఫోన్‌లో ప్రార్థన చేయించుకున్నప్పుడు ఏ డాక్టరు అయితే నా ఆరోగ్య పరిస్థితి బాలేదని చెప్పాడో అదే డాక్టర్ నేను సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నానని చెప్పినప్పుడు దేవుడు చేసిన మేలులకై కృతజ్ఞతలు. అదేవిధంగా నా ఉద్యోగంలో అనేక సమస్యలు వచ్చినప్పుడు మార్నింగ్ ప్రేయర్ టీమ్ వారు నా కొరకు ప్రార్థన చేయగా దేవుని కృప వలన అన్ని సమస్యలు తొలగిపోయినాయి. దేవునికే మహిమ



**జనవరి 27, ప్రభు మోసెస్ గారికి**
**జన్మదిన శుభాకాంక్షలు**



పత్రిక పోషకులు :



**అమ్రిత యమ్. - హైదరాబాదు**



**యన్. సంధ్య - అంకిరెడ్డిపాలెం**



**యన్. శృతి - అంకిరెడ్డిపాలెం**

నిలువ నీటిలో క్రిమి కీటకాలు పుట్టినట్టే, మారని ఆలోచనతో ప్రమాదముంది.

డిశంబరు 20వ తేది సెమి క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఘనముగా జరిగాయి. బ్రదర్. ఫిలిప్ పి. బెన్ని, ప్రభు మోసెస్ హైదరాబాద్, ప్రత్తిపాడు నియోజక వర్గ ప్రెసిడెంట్స్, రూరల్ పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో స్తుతి ప్రార్ధన మందిరములో జయకరముగా జరిగాయి.











సెమి క్రిస్మస్ సెలబ్రేషన్స్ వేడుకలో జరిగిన ఫోటోస్

**గమనిక : ప్రేయర్ ఆయిల్ బాటిల్స్ సిద్ధముగా ఉన్నవి సంప్రదించండి**

# ప్రార్థించండి...

- అనేక కుటుంబాలకు ఆశీర్వాదకరంగా ఉన్న **"తొలకరి వాన"** టి.వి. పరిచర్యకు చాలామంది పాలిభాగస్తులుగా వున్నారు.
- తల్లిని తండ్రిని కోల్పోయి నిరాదరణలో ఉన్న వారికి ప్రేమను పంచుతున్నాము. వారి కొరకు నిర్మితమవుతున్న Orphanage Building అనాథ శరణాలయము కొరకు ప్రార్థించండి, సహకరించండి.
- 2014 అక్టోబర్ 2వ తేది నుండి ఉదయ కాలపు ప్రార్థన 5 గం॥ల నుండి 6 గం॥ల వరకు ప్రేయర్ సెల్ ఏర్పాటు చేయడం జరిగినది. 12 మంది ప్రార్థనాయోధులు మీ కొరకు ప్రార్థించెదరు.
  మీ ప్రార్థన అవసరతల కొరకు ఫోన్ ద్వారా పంచుకొని ఆత్మీయ మేలులు పొందగలరు.
- తొలకరివాన టి.వి. స్పాన్సర్స్ కొరకు ప్రార్థించండి, సహకరించండి

**"యేసే జవాబు" పత్రిక కావలసిన వారు మాకు ఫోన్ చేయండి లేదా మీ అడ్రస్‌ను SMS చేయగలరు**

*If undelivered returns to*

Our Address :
**K. JESUDAS PASTOR**
**Praise Prayer Fellowship**
Ankireddy Palem,
GUNTUR-5, A.P, India
Ph: 9052415719, 9391130945

***ఆరాధన సమయములు :***

ఉదయకాలపు ప్రేయర్ సెల్ : ఉ॥ 5గం.
ఆదివారం ఉ॥ 8 గం॥ సండేస్కూలు
ఆదివారం ఉ॥ 11 గం॥ ఆరాధన
బుధవారం స్త్రీలకూడిక రాత్రి 8 గం.
శనివారం రాత్రి 8 గం విజ్ఞాపన కూడిక
ప్రతినెల 2వ శుక్రవారం
ఉ॥ 11 గం ఉపవాస కూడిక

Mail ID : marthakopuri@gmail.com
Youtube : Tolakarivaana T.V. programme by Martha Jesudas
Face Book : marthakopuri
website : www.praiseprayerfellowship.org